సుదతి సునీతి శతకము

12316

—*శ్రీ*—

శారదాంబాయైనమః

సుదతీ సునీతి శతకము

నూజవీడు సంస్థానమునందలి

బాహుబలేంద్రునిపురంబనే యగ్రహారమున

విద్వన్మణియైవిలసిల్లిన

నూరి సుబ్బారాయశాస్త్రులు గారికి పుత్రుండగు

కృష్ణయ్యచే

యువిదల కత్యంతోపయుక్తంబగునట్లు

రచియించఁబడి

లోకవిఖ్యాతకీర్తిప్రధానులు శతావధానులునగు

చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రిగారిచేత

పరిష్కరింపఁబడి

మహారాజరాజశ్రీ

శ్రీరాజా రాణీలక్ష్మీనరసమ్మరావుబహద్దర్ జమీందారిణీగారి

ద్రవ్యసహాయముచే

బెజవాడ వాణీముద్రాక్షరశాలయందు

ముద్రింపంబడియె.

వెల రు 0-0-9

1906.

శ్రీకృష్ణపరబ్రహ్మణేనమః

సీ॥ శ్రీనూజవీడుసంస్థానాధిపతులలో ధన్యులైనతిసమర్థతవహించి। ప్రజలబాలించినప్రభువులౌనారయప్పారావుగారికి పత్నియైన। ఘనులువెల్లంకిజగన్నాథరాయుడుగారికూరిమిపుత్రికయునునైన। నయగుణాన్వితలక్ష్మీనరసయమ్మారావుగారుకటాక్షించికాంతలకును॥ తే॥ నీతిశతకంబునొక్కటిసేర్పుగాను। జెప్పమనుచునునాకును సెలవొసంగ। నాయధాశక్తిశతకమునలినేత్రు। పదయుగమ్రుమ్రొక్కి జెప్పితిభవ్యులార॥

విజ్ఞాపనము!

ఆర్యులారా! ముద్దియలు కొద్దికాలమేజదివి విరమించువారలగుటచే వారికి సుబోధ్యంబుగానుండులాగున సులభశైలిని సుదతీ సునీతిశతకముంజెప్పి కొందరు కోవిదులకుంజూపి వారుజూపిన లోపంబులందిద్ది వ్రాసియున్నవాడ, గాన దీని నాదరాయుక్తచిత్తులరై చిత్తగించి నాయందమితవాత్సల్యముంచి దోషాన్వేషణంబుం జేయక గుణగ్రహణంబుంగావించెదరని నమ్ముచున్నాడను.

ఇట్లు సుధీజనవిధేయుండగు,

నూరి కృష్ణయ్య.

శ్రీ మహాగణాధిపతయే నమః

సుదతీ సునీతి శతకము

క॥ శ్రీరఘురాముని భామిని
చారుచరితసీతమ్రొక్కి సతులకునీతుల్
గూరిమిజెప్పెదసుదతుల
కారమణియొనంగునుగుణమవనినిసుదతీ॥ 1

క॥ మగపిల్లలతో పాటుగ
మగువలుచదువంగవలయుమరిచదువమిచే
మగడేనీతులుసెప్పిన
వెగటైమదికెప్పుడుదోచువినగాసుదతీ॥ 2

క॥ తల్లిచదువెరిగియుండిన
బిల్లలజదివించునెంతబిన్నతనములో
నల్లరిగదిరుగనీయదు
మెల్లగబోధించుదానమేలగుసుదతీ॥ 3

క॥ చదువనితల్లికిబిల్లల
జదివించుటకెప్పుడైనశ్రద్ధగలుగునా
ముదితలుతనయులదండన
మదినోర్వకవారిజదువుమాన్పరెసుదతీ॥ 4

క॥ కలవారింటనుబుట్టిన
బాలతియుగురునొద్దశ్రద్ధబూనిచదువమిన్

సుదతీ సునీతి శతకము.

తెలియదు చదువను వ్రాయను
తెలియదు నీతియును దీని దెలియుము సుదతీ॥

క॥ మసలక వేకువ దినమును
వెసనిద్దుర లేచి బాహ్యవిధిదీర్చియు నీ
పసితనమున జదువుము మరి
విసువక పసిపాటలందు వెలయుము సుదతీ॥

క॥ ఇంటిపను లెల్ల నేర్చుచు
గంటమైన దినదినంబు గడు బ్రీతిగ నీ
యింటను సహజుల సన్నిధి
గొంటెతనము మాని చదువుకొనవలె సుదతీ॥

క॥ నీతి చదువభ్యసించుట
చేతను నీ మదికి మంచిచెడ్డలు దెలియున్
చేతనొక వెలుగు నిడుకొన
గాతమ మెటు పీడకుండు గనుగొన సుదతీ॥

క॥ నీ చదువు నీతికొరకే
యోచంచల నేత్ర మదిని యోచించుము నీ
వేచని సంపాదింపగ
నీచమనుచు దెలిసి యింట నిలువుము సుదతీ॥

క॥ శృంగార పుపదముల నెపు
డంగన జదువంగ గూడ దందరి యెదుటన్
పొంగుచు బాడకుమటిదు

స్సంగతివిడిపుణ్యకథలుచదువుముసుదతీ॥ 10

క॥ చదివితిననియెడిగర్వము
మదినిడిపనినేర్చుకొనుటమానకుమింటన్
వదినలతోనత్తలతో
నొదిగియుగష్టములకైననోర్చుముసుదతీ॥ 11

క॥ చదివిసుఖమార్గపద్ధతి
సదమలమగుగాలినీరుసరసాన్నంబుల్
కొదువేమిలేకగొనినను
విదితారోగ్యంబుగలుగువిడువకసుదతీ॥ 12

క॥ ఆటలయందునుబరుసపు
మాటలుతగదమ్మతోడిమగువలతోడన్
బూటకమువలదుదానం
జేటుగలుగునమ్మిదియెసిద్ధముసుదతీ॥ 13

క॥ తలిదండ్రులుసంక్షేమము
దలచియెసెప్పెదరుగానదరుచుగనీవా
పలుకులుబెడచెవిబెట్టకు
మిలబెద్దలమాటచద్దికైనయగుసుదతీ॥ 14

క॥ మనదేశపువేషముతో
మనముమెలగవలెనుదానిమార్చకుమోపుగన్
గనువారునగుదురిలలో
ననయములోకులకువెఱపనగుగదసుదతీ॥ 15

క॥ నీటుగదిరుగకు మెప్పుడె
చ్చోటనునినుజూచినట్టిసుందతీజనమీ
బోటివగలాడియనుచును
చాటుదురిదిదెలియుమమ్మచక్కగసుదతీ॥

క॥ చక్కనిదాననను చునీ
కెక్కువగర్వంబుగూడదిలనీకంటెన్
చక్కనివారలనెంచగ
నెక్కువగానుంద్రుదెలియుమెప్పుడునుసుదతీ॥

క॥ కలికిరోయొడలునుతలయును
వలువలుమాసిననుతోడివనితలునీతో
గలసిమరియాడరోతురు
దెలిసిశుచిగనుండుమమ్మతిరముగసుదతీ॥

క॥ కన్నియజనకుడువృద్ధున
కెన్నడునిన్నొసగుననుచునిలలోవిన్నం
దిన్నగదలిదంద్రులకే
విన్నపమొనరించుమిచ్చవెరువకసుదతీ॥

క॥ జననీజనకులునీకును
మనమునమేలెంచియెవనిమగనినిజేయన్
గనుగొనుమువానిఘనునిగ
ననఘుడుదైవంబువ్రాసెనతనినిసుదతీ॥

క॥ పిల్లలనమ్మెడివారల

కెల్లరకునుసౌమ్మునిల్వదేవిధినైనన్
చెల్లాచెదరైపోవును
తల్లికిదండ్రికినినిందతప్పదుసుదతీ॥ 21

క॥ అల్లునిజేయగదలచిన
పిల్లనిరూపంబువిద్యపెద్దరికంబుల్
తల్లియుదండ్రియుజూచియె
పిల్లనొసగవలెగదమ్మప్రీతిగసుదతీ॥ 22

క॥ అన్నివిధంబులజనకుడు
తిన్నగనుపరీక్షజేసితెచ్చినమగడే
కొన్నాళ్ళకుజెడుగైనను
కన్నియయదినీదుపూర్వకర్మముసుదతీ॥ 23

క॥ కలవారుకలిగినట్టుగ
బాలతికొసగిభర్తతోడబొమ్మనవలెగా
కలికినొసగిశుల్కముగొన
దలపగదగదెంతబీదతనమునసుదతీ॥ 24

క॥ పతియేదైవంబనుచును
మతిదలపుముదానినీకుమాన్యతవచ్చున్
పతితోబోరాడినయా
సతిగయ్యాళియనబరగుసతతముసుదతీ॥ 25

క॥ పతియేగతియనుచునునీ
మతిలోపలదలపవలయుమానకయెపుడున్

సుదతీ సునీతి శతకము.

పతిదుష్టుఁడైన వానిని
మతినైన ననుదూరవలదు మహిలో సుదతీ॥ 26

క॥ పురుషుని జెడనాడినచో
బరకాంతల జేరుచుండు భామిని దానన్
బఱిపరివిధముల బాముల
కిరవగుదువు నీవు దెలియుమెప్పుడును సుదతీ॥ 27

క॥ నిను బ్రేమించక మరియొక
వనితఁ గలసి మెలగునట్టివరు నే వేళన్
పనిబూని తూలనాడకు
మనయము దయఁగోరు మేలునందెను సువతీ॥ 28

క॥ పతిగృహకృత్యంబులలో
నతికష్టము నొందుచుండ నాతరి నీవున్
పతికిని తోడై చేయుము
కుతుకముతో బనులు శక్తి కొలఁదిని సుదతీ॥ 29

క॥ నీపతి యెవ్వని పైనను
కోపముగా నున్న దెలిసికొని యెప్పుడు నీ
వేపలుకులు జెప్పకుమీ
నీపయి కదితిరుగుచుండు నిజముగ సుదతీ॥ 30

క॥ నీపై కోపించెడు పతి
నోపక మారాడితేని యోసతి దానన్
తాపంబెక్కును నాజ్యం

వేపగిదిని నార్చుమంటనిలలోసుదతీ॥ 31

క॥ పతియలసివచ్చినప్పుడు
క్షితినెక్కడలడుగ రాదుశీఘ్రముతోనీ
పతికాళ్ళకునీళ్ళొసగియు
నతిరయమున భోజనంబు నమరుచుసుదతీ॥ 32

క॥ పతిభుజియించెడుతరినో
యతినంతసమునను విడెమునందెడుతరినో
మతిగలభావము దెలిసియె
కుతుకముతో జెప్పుకొనుముకోర్కెలుసుదతీ॥ 33

క॥ వ్యవహారములడుగకుమరి
యవియివియును జెప్పబోకుమనవసరముగా
ధవుని నగ తాళి సేయకు
మవమానింపకుము నిందలాడకు సుదతీ॥ 34

క॥ స్త్రీపురుషులబొందికయే
గాపురమని జెల్లుచుండుగావున భువిలో
నేపట్టున నీపురుషుని
తోపాటుగమెలగు శ్రద్ధతోడను సుదతీ॥ 35

క॥ నీపనులలోన నొకటిగ
నోపికతో బ్రతిదినంబునొకగడియైనన్
నీపతిపాదములొత్తుము
నీపయి దయగలుగు దాననిజముగ సుదతీ॥ 36

క॥ చెప్పినపనితత్క్షణమే
తప్పక చేసిననుధవుఁడుదండించఁడుగా
తప్పెవుఁడు జేసితేనియు
నొప్పుకొనుటమేలునీకునువ్విదిసుదతీ॥

క॥ అన్నియెడలనాలోచన
నన్నడుగఁగ లేదటంచునాథునితోనీ
వెన్నడుకలహించకునిను
గొన్నిటనాలోచనడుగఁగూడదుసుదతీ॥

క॥ క్షితిలోనసతీపతులొక
మతిగానుండంగవలయుమఱిలేమినిమీ
కతిసంకటమగునీవును
హితమే దెలుపవలెబతికినెవుఁడునుసుదతీ॥

క॥ సంపాదించెడుమగనిని
యింపుగఁజూచుటదియొక్క యింగితమిభువిఁ
సంపాదనకసమర్థుని
సొంపుగమర్యాదజేయసుగుణముసుదతీ॥

క॥ మగఁడార్జించినద్రవ్యము
మగువరొ నీకిచ్చెనేనిమఱియుమితముగా
నొగివెచ్చబెట్టిలెక్కను
మగనికీవెజెప్పవలయుమరువకసుదతీ॥

క॥ నీమంచిచేతనేగద

యోమానినినీదుమగనిను త్తముడనుచుఁ
వేమారులనెదరతిథులు
భూమినియశముసకుమగువపుట్టిలుసుదతీ॥ 42

క॥ అందముగానుండుముపతి
ముందరనెల్లపుడునగవుమొగమేతగుగా
కొందరుకొరకొరలాడుచు
మందిరమునజేరనీరుమగనినిసుదతీ॥ 43

క॥ ధరసంసారపుభారము
భరియింపంగానుసతియుబతియునుసములే
పురుషుండార్జింపనుసతి
సరిగానుచితవ్యయంబుసల్పనుసుదతీ॥ 44

క॥ భావజ్ఞురాలవగుచును
కావలసినపనులుజేయగావలెబతికిఁ
కావరమునబతివిడువకు
నీవావలజేసె దేమినిజముగసుదతీ॥ 45

క॥ మగవారితోడనెప్పుడు
తెగబడినిర్భయముగాను తీవ్రతోడఁ
పగగొనిబలికినదానఁ
మగువలకునుగీడువచ్చుమహిలోసుదతీ॥ 46

క॥ చెప్పనివార్తలనెప్పుడు
జెప్పుమనుచుబట్టుబట్టజెల్లదుపతితోఁ

తప్పని దెలియుము దానను
ముప్పగద వెనీకుతఁ దుమూర్ఖతసుదతీ॥

క॥ పురుషునివస్త్రము లెపుడును
మరపునయినఁ గట్టవలదు మరియు మితముగా
చిరిగినచీరలు గట్టకు
కొరతవలువఁ గట్టి తిరుగఁ గూడదు సుదతీ॥

క॥ మగఁడు ధనవంతుఁడైనను
నగలనడుగ నేలనిచ్చునవర్ణంబుల్
మిగులధనహీనుఁడైనను
జగతినినన్నమిడమేలు సతతము సుదతీ॥

క॥ చిన్నతనంబున జనకుని
గన్నియనీవయసునందుఁ గాంతుని పిదపఁ
బన్నినవార్ధక్యంబున
గన్నసుతుల నాశ్రయింపఁగాదగు సుదతీ॥

క॥ సతిపతిని విడిచియుండిన
క్షితి నెంత సుశీలయైన కీర్తిఁ బడయదా
యతివ కనాశ్రయమగు లత
గతిశోభయు లేదు తెలియఁగాదగు సుదతీ॥

క॥ పతిపనులయందు దాసీ
గతిశయ్యను రంభరీతి ఘనమంత్రివలెఁ
సతతం బాలోచనకును

పతిభ క్తికిదల్లిబోలిపరగుముసుదతీ॥ 52

క॥ పరదేశమునకునీధవు
డరిగినచో వానిరాకనరయుచునింటన్
పరిపరివిధములసొగసుల
బరగకనీవుండుబీదపద్ధతిసుదతీ॥ 53

క॥ అలుగకుమీపతిమీదను
దెలుపకుమీయింటిగుట్టుదేవునికైనన్
నిలువకుమీపుట్టింటనె
తొలగకుమీనీవునీతిత్రోవనుసుదతీ॥ 54

క॥ మంచిగరవుటకుబతిబో
ధించిననాపలుకులన్నిహితమనిమదిలో
నుంచుమునేనెరుగనెయని
యెంచియుగోపించగూడదెపుడునుసుదతీ॥ 55

క॥ పడుచుతనంబునముదిమిని
విడువకరక్షించుగాదెవిభుసేవింపన్
చెడిబ్రతుకునట్టివనితలు
పడుపాటులుచూడువయసుబాసినసుదతీ॥ 56

క॥ నీపతివృద్ధుండైనను
నోపికనుపచారములనునొనరుచుమెపుడున్
కోపముగూడదసహ్యం
బేపట్టునదగదుపీనినెరుగుముసుదతీ॥ 57

సుదతీ సునీతి శతకము.

క॥ పుట్టింటివారునీకును
పెట్టగలిగియున్న నీదు పెనిమిటితోడన్
గట్టిగకలహంబాడియు
పుట్టింటికి జేరగీర్తి బొందవుసుదతీ॥ 58

క॥ పుట్టుసొగసుండవలెమరి
బెట్టునగలవలన కాంతి పెరుగదుభువిలో
జెట్టుపయికాకిబరగునె
పట్టుకరంగులిడజిలుకపద్ధతిసుదతీ॥ 59

క॥ ధనవంతులైనవారల
గనివారికివలెనునీకుకనకాంబరముల్
కొనవలెననిపతిబోరకు
ఘనమోస్వల్పంబొధనముగనవలెసుదతీ॥ 60

క॥ అప్పుగొనినైననిప్పుడు
కొప్పుగొలుసులుట్లువచ్చెగొనుమనుచునీ
వెప్పుడుజెప్పకుమిదియే
తప్పుగదవెముప్పువచ్చుదాననుసుదతీ॥ 61

క॥ అరుగునునగలనుదినమును
పెరుగునుఋణమనుచునీవుబీదతనములో
నెరుగుముభాగ్యమునీకును
తరుగకయున్నపుడునగలుతగునిలసుదతీ॥ 62

క॥ పెరవారినగలనెవుడును

నెరవుగ దెచ్చిధరియించియేగకుమెచ్చో
బేరపాటునబోయినచో
ధరబడి రెట్టీయవలయుదానికిసుదతీ॥ 63

క॥ తోత్తులతోసహవాసం
బుత్తమవనితలకుగూడదుర్వినిజముగా
నెత్తైనమహిమీతోకను
హత్తుకనట్టేటదిగిననణపదెసుదతీ॥ 64

క॥ పరపురుషునితో నెంటిగ
తరుణవయసునందునీవుతరుచుగమాటల్
జరిపినయెడలనుజూచిన
గరితలచేసేకువాదుగలదిలసుదతీ॥ 65

క॥ పరపురుషునితో నిపుడును
సరిసములాడకుమువారుసతివాక్యములన్
కరిమచురాగయుతములని
మరిదలచెదిరమ్మమోహమగ్నతసుదతీ॥ 66

క॥ పరపురుషుడుచెడుగైనను
పరిపరివిధములనుతానెభాషించుసుమా
పెరనాకులతోమాటలు
పురుషులకేలదయచేసిపొండనుసుదతీ॥ 67

క॥ శుచిగానుండుమువంటయు
రుచిగాజేయుటకుశాకరూఢిదెలియుమా

పచనము జేయక బెట్టిన
కచికచి వేయుదురురుచియుగాదదిసుదతీ॥ 68

క॥ ఆపదయందతిదుఃఖము
నోపకసంపదలనధికయుత్సాహమునీ
వేపట్టునగనుపరుపకు
మాపరమాత్ముం డెయొసగునదియిదిసుదతీ॥ 69

క॥ ఇరుగుపొరుగింటివారలు
నరుదుగస్వల్పమగునప్పునడిగిననిమ్మా
ధరవేయిగలిగియుండిన
కొరతయొదియొనుండు దెలుసుకొనుమిదిసుదతీ॥ 70

క॥ కోడలవై యున్నపుడు
చేడెరొనీయత్తగారి జెడనాడకుమీ
చూడగకొన్నాళ్ళకునీ
కోడలకత్తనగుదుననుకొనవలెసుదతీ॥ 71

క॥ వృద్ధులగునత్తమామల
శ్రద్ధగబోషించుమమ్మచానరొనీవుగ్
వృద్ధవగుదపుడునీస్నుష
బుద్ధిగలిగిజూడవలదెపుడమినిసుదతీ॥ 72

క॥ పెట్టినవారికినెపుడును
పుట్టుటయేసాక్షియనగభువిలోవినవే
వట్టలబీదలనుకని

పెట్టుమునీకున్న రీతి ప్రీతిగ సుదతీ॥ 73

క॥ తీరిక యుండిన వేళల
నూరక గూర్చుండియందరూరి చెడుగులన్
నోరూర జెప్పుకొనకను
కోరిక సత్కథలు జెప్పుకొనవలె సుదతీ॥ 74

క॥ బొట్టెల్లప్పుడు మోమున
బెట్టుము పదిమంది యెదుట బిడియము లేకన్
దిట్టవయి పలుకకుము పతి
దిట్టకు మేమనిన నిన్ను తిరముగ సుదతీ॥ 75

క॥ బావలు మరుదులు పెద్దలు
ప్రోవను నెదురైన నీవె తొలగుము వారిన్
నెప్పుడు నెదిరి బలుకకు
నే వేళ బరుండబోకు మెదుటను సుదతీ॥ 76

క॥ గుణవతి యనిపించుటకును
గణుతింపగ సాధ్వి చాల కాలము పట్టున్
క్షణమాత్రములోపలస
ద్గుణమెల్ల నశించి కీర్తి తొలగును సుదతీ॥ 77

క॥ సంపద యొసుస్థిరంబని
యింపుగ బలుకంగ గూడదిల వానలలో
తెంపుగ బలి కేడు కప్పలు
రొంపిసంగ గ్రీష్మమందు మాషిగ సుదతీ॥ 78

క॥ యేకాంతపుమాటలునీ
వేకాంతలకైన దెలియనీయకుమపుడే
యేకాంతమునకు నేగును
శ్రీకాంతునిసాక్షిగానుసిద్ధముసుదతీ॥ 79

క॥ చేసియు లేదనకు మెపుడు
మోసముపాటిల్లుదానముద్దులగుమ్మా
రోసమువలదెప్పటికిని
దోసపుకార్యములనుండితొలగుముసుదతీ॥ 80

క॥ పతిబంధులనీబంధుల
మతిలోనొకరీతిజూడమర్యాదసుమీ
క్షితిజేసిబక్షపాతము
కుతుకమ్మునమీదఫలముగుడుఁతురుసుదతీ॥ 81

క॥ నీయింటితెగవులనునీ
వేయింటనుదెల్పబోకుమెప్పుడువారల్
వేయివిధంబులవీధికి
దీయగజూచెదరునిన్ను దిరముగసుదతీ॥ 82

క॥ నీయన్నదమ్ములనుమరి
బాయకనీవుంటివేని ప్రాణంబులు నే
బాయుదు ననుచునుపతితో
నేయుర్వనిబోరుభర్తమెపుడునుసుదతీ॥ 83

క॥ చేతులుచాచుచుకొందరు

నీతిఁదొలఁగివీథిలోననిలచియునొకఁడే
రీతినిదిట్టుచుబోదురు
రాతరుణులుభువిననసురలనదగుసుదతీ॥ 84

క॥ కొందరుకోపనలెరుగక
తొందరపడినూతిలోనదుమికిమడియుటన్
సుందరులందరుదుర్మతు
లెందునునసుచంద్రుపురుషులిలలోసుదతీ॥ 85

క॥ ఇరుగుపొరుగిండ్లవారినొ
మదినొబావలనొలేకమామనొ
నిరతముదూషింతురుకొం
దఱుతరుణులుమంచిచెడుగుదలపరుసుదతీ॥ 86

క॥ పొరుపెరుగకయుండినచో
బరిపరివిధములనుసుగుణభాగ్యయసంగా
సరిగరితలలోనెగడెదు
ధరపొరుపేనష్టమనుచుదలచుముసుదతీ॥ 87

క॥ నీనడవడిచెడుగైనను
చానరొతలిదండ్రులకునుసహజులకెల్లన్
మానినియవమానముగద
దీనిదెలిసిమెలఁగుమమ్మతిరముగసుదతీ॥ 88

క॥ దారిద్ర్యమునను చౌర్యము
మీఱియెపుడుజేయకుమఱిమిగులదలఁచుమా

కోఁకుచేలునకీడౌ
సారసలోచనుడుసకలసంపదసుదతీ॥ 89

క॥ ధనమునుసంతతిగలిగిన
వనితలగనిమనసునైనవగవకుమెపుడుఁ
వనజభవుఁడెట్లువ్రాసెనొ
గనుఁగొనుమామంచిచెడుగుగలుగునుసుదతీ॥ 90

క॥ ఒరులకుగష్టమువచ్చిన
తఱివారలనాదరింపదగుమఱిధారన్
పరమార్థముచేకురునిను
ధరదయగలవనితయందుఁదప్పకసుదతీ॥ 91

క॥ వికలాంగులగనియెప్పుడు
నెకసక్కెములాడఁగూడదిలదోసంబౌ
సకలేశునిమహిమగదా
యొకనివశమెమాన్పుకొనగనుర్వినిసుదతీ॥ 92

క॥ కీడనులకైనగోరకు
మాడెకుమాటలనుసెప్పఁడశ్లీలంబుల్
కూడదుమునుపెపెద్దలు
చేడెకొశ్రుతులందుదెలియజెప్పిరిసుదతీ॥ 93

క॥ కలదానవైనబీదల
పలువిధములనాదరింపభాగ్యముజగతిన్
కలసంపదలనువెంటను

బాలతిరోగొనిపోవరెవరుపొందుగసుదతీ॥ 94

క॥ నిలుంటికిభోజనమున
కేయువతులైనఁబిలిచి తేనిప్రియముతో
వేయివిధంబులనీవే
నాయువతులనాదరించుమప్పుడుసుదతీ॥ 95

క॥ మందులచేబతివశ్యము
తొందరగా జేతుననెడిత్రోవనుకీడా
కొందఱుమందిడిపతిదమ
ముందరగోల్పోయిరిలనుమూర్ఖతసుదతీ॥ 96

క॥ సంతతిచేతనువంశం
బంతయునంతరములేకననయమునిలుచుఁ
సంతతికీవెనిదానము
సంతతమునుదెలియుమమ్మచక్కఁగసుదతీ॥ 97

క॥ తిట్టకుపిల్లలనెప్పుడును
కొట్టకుమేతరిమినీదుకోపముకొలదిఁ
అట్టులయిననీయాజ్ఞను
గట్టిగజేకొనరుకల్లగాదిదిసుదతీ॥ 98

క॥ సంతతిపైదల్లికిమరి
యెంతయొదయలేనియెడలనేవిధిబెరుగుఁ
జంతువులనెల్లజూడవె
చెంతనుదాబిల్లజేర్చి చెలగుటసుదతీ॥ 99

క॥ మాటలువచ్చినపిల్లల
మాటలచే మెలుపవలయుఁగాని [illegible]
మాటవినునట్టినేర్పుము
మాటికిమాటికినీయాజ్ఞమాన్పకుసుదతీ॥ 100

క॥ తల్లులగుణదోషంబులు
పిల్లలకునుసబ్బుగానబిగ్గరగానీ
పిల్లలముందరనరువకు
కల్లలుబలుకకుము మెలగుఘనముగసుదతీ॥ 101

క॥ జనకుండాజ్ఞనుమీరిన
తనయునిదండించునట్టితరినడ్డముగా
మునికొనిబోవకుమెప్పును
కనికననట్టున్న మేలుగదభువిసుదతీ॥ 102

క॥ గారాబము చేబసివా
రూరకనేడ్చెదరువారినూరార్చుటకై
కోరినవస్తువులిడకుము
వారలకిట్టియలవాటువలదిలసుదతీ॥ 103

క॥ చలికాలంబునబిడ్డల
వలువలు లేకుండతిరుగవద్దనినీవే
దెలిపివెసవానిదొడుగుము
చలికివిరుగజబ్బుపడుటసత్యముసుదతీ॥ 104

క॥ నీపిల్లలతో నాడుట

కేపిల్లలుగానియింటికేతెంచినచో
కోపింపకుపరులిండ్లకు
నీపిల్లలుపోరెయాడనిరతముసుదతీ॥ 105

క॥ పతికైననునీకైనను
సతతంబునునీదుముద్దుసంతతికైనన్
క్షితిజాడ్యమైననౌషధ
మతిరయమునడగునుసోదులకుగకుసుదతీ॥ 106

క॥ తడిబట్టగట్టినిరతము
మడిమడియనిమధ్యమధ్యమరలితడపుచున్
తడబడివంటంజేయుట
పడతిరొసుఖశౌచములకుభంగముసుదతీ॥ 107

క॥ నారులుసాహసినులనెడి
పేరునుచిత్రాంగినిలిపిబైలైచెడగా
సారంగధరునిచరితము
మీరుజదువుపాటయయ్యెమేదినిసుదతీ॥ 108

క॥ క్షమనెంతగష్టమైనను
తమనాథునితోడనుండదగునుతరుణికిన్
దమయంతి చంద్రమతియును
సమితయశముపడసిరిందుసనయముసుదతీ॥ 109

క॥ సూరిజనవినుతయశుఁడగు
సూరిశ్రీసుబ్బరాయసుజ్ఞానికి నే
గూరిమిపుత్రుఁడకృష్ణయ
శౌరిదయనునుడివితినిశతకముసుదతీ॥ 110

—*మంగళహారతి - నాటకురంజిరాగం.*—

(చెలియాగా చంగల్వ చేమంతి అనుకీర్తనవలె.)

హారాతిచ్చిపాడరే అంగనలు। రంగనికి పొంగుచు। మం
గళహారాతిచ్చిపాడరే॥

సారసాక్షుదయ కోరినిరతము। సారెసారెకూను సారస
నయనాలు॥ హారతిచ్చి॥ 1

నేరువుమీరక ర్పూరహారతి వారిజాక్షునకు నారీమ
ణులుమీరు॥ హారాతిచ్చిపాడరే॥ 2

ముసిముసినగవుతో ముచ్చటలాడుచు। పసిడిపళ్లెరమున
పచ్చాకర్పూరమున॥హారాతిచ్చి॥ 3

పన్నగశాయికీ పరమేశునకును। పన్నగవేణూలుపాటా
లు। పదమూలు॥ హారాతిచ్చిపాడరే॥ 4

—*మంగళహారతి - నాటకురంజిరాగం.*—

(తగినవరుడు కాడెనీకు చిగురుబోడికో వలె)

మంగళంబు రామునకు శ్రీమంతునాకునూ। అంగజారి వి
నుతునకును భాంగునాకునూ॥మంగళంబు॥ 1

శివునిధనువు విరచివేగ సీతవడసి గాబ్ధిచంద్రు
నకు పరాక్రమూనకూ॥మంగళంబు॥ 2

కనకమృగమును ద్రుంచినట్టి ఘనభుజూనకు। వనశిలవని
త జేసినపావనపదూనకూ॥మంగళంబు॥ 3

చాలభీతినినతనాయుఁడు శరణుఁజొచ్చిన। వాలిగూల్చి వా
నిగాచిన వసుధేశునకూ॥మంగళంబు॥ 4

దశవదనువంశమెల్ల దగ్ధముచేసి। దశదిశాలయశమువడ
సిన దాశరాధికీ॥మంగళంబు॥ 5

సూరికృష్ణయకనయంబును। శుభములొసగెడు వారిదా
ఖాకాయునకుశ్రీ వల్లభూనకూ॥మంగళంబు॥ 6

—*మంగళహారతి - కమాచిరాగం.*—

(రక్షించావేయీశ్వరమ్మా పక్షపాతమేలనేవలె)

మంగాళహారతిశ్రీసీ తాంగానాకిపుడివ్వారే। అంగజాజ
ననిమైనట్టి ఆదిలక్ష్మిదేవికీ॥మంగళం॥ 1

జనకునియాగాభూమి నాగటి। చాలూనజన్మించీనావని
తామణిమైనట్టిసీతా వారిజపత్రనేత్రకూ॥మంగళ॥ 2

రామునిభామిానిమైన రామాకు। గుణధామకు సోము
బోలుమోముగల సుందరికీ శుభాంగికీ॥మంగళ॥ 3

వనవాసాయాసమునోర్చి వరునితో। మెలగీనపావనచరి
తామైనట్టి పతివ్రతాశిరోమణికి॥మంగళ॥ 4

కామించి మోసమున। దశ కంథరుడుగొనిపోవగా నీమ
ము చెడక వానియింటనివ్వపెట్టిన దేవికీ॥మంగళ॥ 5

—*కీర్తన - మధ్యమావతిరాగం*—

శ్రీలక్ష్మీనరసయమ్మ గారూ। హిందూ స్త్రీలపైదయచే
సినారూ బాలికలందరు ప్రథమశిక్షనుజదువ చాలినట్టినీతిశతక
ము జెప్పించిరి॥శ్రీ॥ 1

మగపిల్లలకై వ్రాసినారు। సుమతిశతకాదికమ్మూలూ మ
గువలాకు విద్య మధ్యకాలపుకవులు తగదని గ్రంథములు తా
మొనర్చరైరి॥శ్రీ॥ 2

దొరతనమువారిదిజూచి। మనతరుణులవిద్యను గూర్చి
తరుచుగబడులను స్థాపించియిప్పూడు। నిరతాముమవిద్యాలునేర్పిం
చుచుండిరి॥శ్రీ॥ 3

బాలికాపాఠశాలలకుదీని। పాఠముగబెట్టూటకొరకూ।
చాలగకోరిరి శారదకేనయన జాలినయిన స్పెక్టర్సుదొరసానిగా
రినియుపుడు॥శ్రీ॥ 4

శతకముముద్రింపగాను దశ శతగ్రంథములకు ద్రవ్యము
ను। అతిమోదముననిచ్చి యచ్చొత్తించిరిమరి యతివాలకును
ధర్మార్థముగా నొసగిరి॥శ్రీలక్ష్మీ॥ 5.

సంపూర్ణం.

శుద్ధపత్రిక.

పద్యము.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
30	2	యెప్పుడు	యప్పుడు
47	2	పతి	పతితో
70	2	స్వల్ప	నల్ప
84	2	ఒకడే	ఒకటే
86	2	మదినో	మరదినో

13316